www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శనివారం | 21 | జూన్ | 2025
పేజీలు : 8


# కాటేస్తున్న కాలుష్యం..!

-గోదావరిలో కలుస్తున్న బిటిపిఎస్ వ్యర్థాలు
-వ్యాధులతో అవస్థలు పడుతున్న ప్రజలు




సెంటర్ స్ప్రెడ్

# ఉనికి చాటలేని విద్యాశాఖ..!




- ఇంట బయట విమర్శలే
- విద్యాశాఖ పనితీరు వల్లనే ఇబ్బందుల్లో ప్రభుత్వ విద్య
- కార్పొరేట్ గుప్పెట్లో అధికారులు

విద్యాశాఖ ఉనికి చాట లేకపోతుంది. రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖది ఇదే పరిస్థితి. ప్రభుత్వ విద్యను పరిరక్షించలేక, ప్రైవేట్ విద్యా సెక్టార్‌ను నియంత్రించలేక ఇంట, బయట విమర్శలు ఎదుర్కొంటుంది. ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను ఆకర్షించడంలో విఫలమవుతున్నారు. బోధన వదిలి ఇష్టానుసారంగా ప్రైవేటు వ్యాపారాలు నిర్వహిస్తున్నా ఉపాధ్యాయులపై కనీస చర్యలు తీసుకోవడంలో ఘోరంగా విఫలమైంది. ప్రభుత్వ విద్యకు ఈ దుస్థితి రావడానికి ప్రధాన కారణం విద్యాధికారులే అన్న విమర్శలకు సమాధానం చెప్పలేని స్థితి. విద్యాశాఖ కార్పొరేట్ సంస్థల చేతుల్లో బంధీగా మారి కనీస చర్యలు తీసుకునే స్థితిలో లేదు. విద్యాశాఖను ప్రక్షాళన చేయకపోతే మొత్తం విద్యా వ్యవస్థకే ప్రమాదం... -ప్రజాపక్షం/ఖమ్మం



2లో

# పేదోనికి సొంత ఇల్లు.. అదే కాంగ్రెస్ లక్ష్యం

-మంత్రి పొంగులేటి



2లో


## శరీరాన్ని.. మనస్సును ఐక్యం చేసేదే యోగా




-నేడు ప్రపంచ యోగా దినోత్సవం

2లో

# ఇక్కడ నిబంధనలు బేఖాతర్


-ఇష్టానుసారంగా తీర్మానాలు
-చోద్యం చూస్తున్న సహకార శాఖాధికారులు
-చిరుద్యోగితో చెలగాటం

ప్రజాపక్షం/ బోనకల్ : ప్రతి వ్యవస్థకు నిబంధనలు ఉంటాయి. రైతులతో కూడిన సహకార సంఘాలను నియమ నిబంధనల ప్రకారం నిర్వహించుకునేందుకు ప్రత్యేక బైలా ఉంటుంది. కానీ నియమ నిబంధనలను తోసిపుచ్చి పాలక వర్గం ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న సహకార శాఖాధికారులు చూస్తున్నారు తప్ప కనీస చర్యలు తీసుకోవడం లేదు. రోజు వారి వేతనంపై నియమించబడిన ఉద్యోగులకు పిఎఫ్ వర్తించదు. వేతన పెంపుదల కూడా నియమ నిబంధనల ప్రకారమే జరగాలి. కానీ మాకు మెజార్టీ ఉంది మేము మా ఇష్టానుసారం వ్యవహరిస్తామంటే కుదరదన్న విషయాన్ని ఆ పాలక వర్గానికి చెప్పడంలో ఎందుకో అధికారులు జంకుతున్నారు. బోనకల్ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి వ్యవసాయ పరపతి సంఘం పాలక వర్గంలోని ఒకరిద్దరు రాజకీయ కాంక్ష, ఆదాయ మార్గాలే ప్రధానంగా వ్యవహరిస్తున్నారు. దీనికి అధికార యంత్రాంగం తానా అంటే తందాన అన్న రీతిలో వ్యవహరిస్తుంది. రోజు వారి వేతనంపై నియమించబడిన వారికి ప్రత్యేక నిబంధనలు ఉంటాయన్న విషయం తెలిసినా తీర్మానం చేసి

మిగతా 2లో..

# ఉనికి చాటలేని విద్యాశాఖ..!


**ప్రజాపక్షం/ఖమ్మం :** వ్యవస్థలన్నింటికి విద్యాశాఖ చాలా ప్రధానమైంది. భావి మేధావులను, పౌరులను తీర్చిదిద్దే విద్యా వ్యవస్థను సక్రమ మార్గంలో నడపాల్సిన విద్యాశాఖ చేష్టలుడిగి అచేతనమైంది. ఈ అచేతనం కారణంగా అటు ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడలేక ఇప్పుడు ప్రైవేటు విద్యను నియంత్రించ లేకపోతుంది. పేద, మధ్యతరగతికి చెందిన కుటుంబాలు ప్రభుత్వ పాఠశాలలకు పంపించ లేక ప్రైవేటులో ఫీజు చెల్లించలేక సతమతమవుతున్నారు. ఒక గ్రామం నుంచి వందల సంఖ్యలో విద్యార్థులు ప్రైవేటు విద్యా సంస్థలకు వెళ్తూ ఒక్కరు కూడా ప్రభుత్వ పాఠశాలలకు రావడం లేదంటే కారణం ఎవరు. ప్రభుత్వపాఠశాలల్లో విద్యాబోధన సరిగా ఉండదు, ఉపాధ్యాయులు పాఠాలు చెప్పరు అన్న అపవాదును తొలగించుకునేందుకు విద్యాశాఖ చేపట్టిన చర్యలేవి. ఆర్భాటంగా బడిబాట కార్యక్రమం చేపడితే ఎక్కువ గ్రామాల్లో ఒక విద్యార్థి కూడా బడిలో చేరలేదు. ఈ దుస్థితికి కారణమేంటి. అన్న దానిపై ఆలోచన చేశారా విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నా పాఠశాలల ఉపాధ్యాయులపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. ఆరు నుంచి పదివేల రూపాయల వేతనం పొందే ప్రైవేటు ఉపాధ్యాయులు గ్రామాల వెంట తిరిగి పిల్లలను ఆయా పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. మరి నెలకు లక్షల్లో వేతనం పొందే ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఒక్క విద్యార్థిని పాఠశాలకు రప్పించ లేడా. పర్యవేక్షణ కరువు మండల విద్యాశాఖాధికారులు లేరు. ఉపాధ్యాయుల పనితీరుపై పర్యవేక్షణ లోపం ప్రభుత్వ విద్యకు శాపంగా మారింది. ఇదే రీతి కొనసాగితే భవిష్యత్తులో ప్రభుత్వ విద్య అన్నది గతమే కానుంది.

### ప్రైవేటుపై నియంత్రణేది...

ప్రైవేటు పాఠశాలల ఏర్పాటు మొదలు నిర్వహణ, ఫీజుల వసూళ్లు, బోధన సిబ్బంది నియామకం వరకు ఏది నిబంధనల ప్రకారం జరగదు. అనుమతులు పొందే సమయంలో కాగితాలపై చుపెట్టడం తప్ప క్షేత్రస్థాయిలో కనిపించవు. విద్యాశాఖకు సంబంధించిన ఏ అధికారి అయినా ప్రైవేటు పాఠశాలలను సందర్శించి నిబంధనలు అమలవుతున్నాయా అని ప్రశ్నించారా అంటే లేదనే సమాధానం వస్తుంది. పాఠశాలలకు ఆట స్థలం ఉండదు. విద్యాశాఖ కార్యాలయంలో ఆట స్థలం ఉన్నట్లు అనుమతులు పొందే సమయంలో సమర్పించిన ధృవపత్రాలు ఉంటాయి. ఇక ఫీజులు ప్రైవేటు విద్యా సంస్థల స్వయం ప్రకటితమే. విద్యాశాఖకు దీని గురించి అసలు పట్టదు. విద్యాలయాలను వ్యాపార సముదాయాలుగా మార్చి తల్లిదండ్రులను పీల్చిపిప్పి చేస్తుంటే నోరు మెదపలేని నిస్సహాయ స్థితి. విద్యాశాఖ అచేతనంగా మారిన పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. అత్యంత ప్రధానమైన విద్యా రంగానికి సంబంధించి స్పందన కరువైతే ఓ తరం తమ భవిష్యత్తును కోల్పోతుంది. గురుకులాలు గురుకులాలంటూ జపించే అమాత్యులు, ఉన్నతాధికారులు ప్రైవేటు సెక్టార్‌లో చదువుతున్న విద్యార్థుల శాతమెంత, ఇందుకు సంబంధించి జరుగుతున్న దోపిడీ ఎంత అన్న దానిపై ఆలోచన చేసి ప్రైవేటులో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి. విద్యా సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటులో ఫీజుల నియంత్రణ కొరకు మరింతగా పోరాడాలి.

# ఇక్కడ నిబంధనలు బేఖాతర్

(మొదటిపేజీ తరువాయి)


GOVERNMENT OF TELANGANA
COOPERATION DEPARTMENT
W.P. No.18862/2024 at the earliest and report compliance to this office.
Yours faithfully,
JR/District Cooperative Officer, Khammam.
Encl: Letter of Sri N.Venkateswarlu, along with Orders of Hon'ble High Court
Copy to all Managing Committee members of PACS Ltd. Brahmanapalli for necessary action.
Copy to the Secretary PACS Ltd. Brahmanapalli for necessary action.
Copy to Sri. N. Venkateswarlu, Secretary (u/s), PACS Ltd. Brahmanapalli

వేతనాన్ని పెంచినప్పుడు నిలువరించాల్సిన అధికారులు మాకు సంబంధం లేదు మీ ఇష్టానుసారంగా తీర్మానం చేసినట్లు సంతకాలు పెట్టండి. రేపు రికవరికీ వస్తే మాకు బాధ్యత లేదంటున్నారు తప్ప వేతన పెంపు నియమాలకు విరుద్ధమన్న విషయం చెప్పకపోవడం శోచనీయం. గతంలోనూ నిబంధనలకు తూట్లు పొడిచి అర్హత లేని వ్యక్తిని సిఈవోగా కొనసాగించినా కొందరు పాలక వర్గ తీర్మానాలతో సంబంధం లేకుండా పనులు చక్కదిద్దినా అధికార యంత్రాంగం పట్టించుకోలేదు. ఇప్పుడు అది కొందరికి అలుసుగా మారింది. రైతుల కు సంబంధించిన ఈ వ్యవసాయ పరపతి సంఘానికి సంబంధించి పాలక వర్గంలోని కొందరి అతి పోకడ మొత్తం సొసైటీని భ్రష్టు పట్టించేవిధంగా ఉంది.

### న్యాయస్థానం తీర్పు బేఖాతర్...


గతంలో ఇక్కడ సిఈవోగా పనిచేసిన నారగాని వెంకటేశ్వర్లు అనే ఉద్యోగి అక్రమాలకు పాల్పడ్డాడని విధుల నుంచి తొలగించారు. ఏవిధమైన అక్రమాలకు పాల్పడ్డారో రుజువు చేయడంలో వైఫల్యం చెందడంతో అతన్ని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని న్యాయస్థానం తీర్పునిచ్చింది. దీనికి సంబంధించి ఇప్పటికే సొసైటీ పక్షాన లక్షలాది రూపాయలు కోర్టు ఖర్చుల పేరుతో డ్రా చేశారు. ఇంత జరిగిన తర్వాత కూడా రాష్ట్ర న్యాయస్థానం అతన్ని విధుల్లోకి తీసుకోవాలని వేతన బకాయిలను చెల్లించాలని స్పష్టంగా తీర్పునిచ్చింది. ఇందుకు అనుగుణంగా జిల్లా సహకార అధికారి ఇప్పటికి రెండు సార్లు పాలక వర్గ సభ్యులకు నోటీసులు జారీ చేశారు. అయినా స్పందిచ లేదు. చివరిగా మంగళవారం నాడు నారగాని వెంకటేశ్వర్లును విధుల్లోకి తీసుకోవాలని, అతని వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని లేని పక్షంలో తగు చర్యలు తీసుకోక తప్పదని న్యాయస్థానం తీర్పును అంగీకరించాలని స్పష్టంగా తెలిపిన పాలక వర్గం స్పందించడం లేదు. నారగాని వెంకటేశ్వర్లు విధుల్లో ఉన్నప్పుడు ఒక రాజకీయ నాయకునికి అనుకూలంగా వ్యవహరించ లేదని తాను చెప్పిన పని చేయలేదన్న కక్షతోనే పాలక వర్గాన్ని అడ్డుపెట్టి కక్ష తీర్చుకుంటున్నారన్న చర్చ సహకార సంఘ పరిధిలో రైతుల మధ్య జరుగుతుంది. జిల్లా సహకార శాఖాధికారులు ఇప్పటికైనా ఈ సొసైటీ వ్యవహారంపై పూర్తి విచారణ జరిపి సొసైటీ సిఈవోకు వ్యతిరేకంగా లక్షలాది రూపాయలు ఖర్చు చేసిన విషయంపై నిబంధనలకు వ్యతిరేకంగా జరిగిన వేతనాల పెంపుపైనా తగు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# పేదోనికి సొంత ఇల్లు.. అదే కాంగ్రెస్ లక్ష్యం




**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** పేదవాడి సొంత ఇంటి కలను సాధ్యం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అన్నపురెడ్డిపల్లి మండలంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి, ఇరిగేషన్ ఛైర్మన్ మువ్వా విజయ బాబుతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనకు విచ్చేసిన వారికి ఎంఎల్‌ఏ జారే ఆదినారాయణ, జిల్లా నాయకులు పరసా వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వనమా గాంధీ, యువజన అధ్యక్షులు వేముల నరేష్, వేముల రమణ ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రతి పేద వాడికి ఇందిరమ్మ ఇండ్లు అందించాలని మహత్తర కార్యక్రమం చేపట్టిందని పేదవాడి కళ్ళలలో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. దానిలో భాగంగా అన్నపురెడ్డిపల్లి మండలం మర్రిగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇంటికి ఎంపిక చేయబడిన అట్ల మోహన్‌రావు ప్రమీల దంపతులకు నూతన వస్త్రాలను అందించి ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేయించి పునాది రాయిని వేసి ప్రారంభించారు. అనంతరం పెంట్లం పంచాయితీ కంపగూడెం గ్రామంలో ఈదులు వాగుపై 3 కోట్ల 30లక్షల రూపాయల వ్యయంతో బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రామాల అభివృద్ధికి కట్టబడి ఉందని ప్రజలందరూ కూడా పార్టీపై నమ్మకం ఉంచి అపోహాలకు తావివ్వొద్దని కార్యకర్తలకు నాయకులకు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఏ పీవో రాహుల్, వివిధ శాఖల జిల్లా అధికారులు తహసీల్దార్ పుల్లారావు, ఎంపీడీవో మహాలక్ష్మి, మంల అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు, శివాలయ కమిటీ ఛైర్మన్ మల్లెల నరసింహారావు, పూర్ణ చంద్రరావు, వీరబోయిన నాగేశ్వరరావు, దుబ్బాకుల రాము, రామిరెడ్డి వెంకటరెడ్డి, నేరెళ్ల లాలయ్య, జమలయ్య, వెంకటేశ్వర్లు, నాగరాజు, రాజాలాలు, శ్రీను, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శరీరాన్ని.. మనస్సును ఐక్యం చేసేదే యోగా



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** శరీరాన్ని, మనస్సును ఐక్యం చేసేదే యోగా. యోగా కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదు ఒక ఆధ్యాత్మిక అభ్యాసం కూడా. నేడు ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా....

యోగా యొక్క ముఖ్య ఉద్దేశాలలో ఒకటి మనస్సును నియంత్రించడం తద్వారా ఏకాగ్రత, అంతర్గత శాంతిని పొందవచ్చు. యోగాలో అనేక రకాలైన మార్గాలు ఉన్నాయి. వీటిలో హఠాయోగా, రాజయోగా, కర్మయోగా, భక్తియోగా వంటి మొదలైనవి ఉన్నాయి. ప్రతి ఒక్కటి వ్యక్తియొక్క లక్ష్యాలు, ప్రాధాన్యతలను బట్టి ఎంచుకోవచ్చు. యోగా అంటే వ్యాయామ సాధనల సముహారాల ఆధ్యాత్మిక రూపం. ధ్యాన యోగా ఆధ్యాత్మిక సాధనకు మానసిక ఆరోగ్యానికి చక్కగా తోడ్పడుతుంది. హఠాయోగంలో భాగమైన శారీరకమైన ఆసనాలు శరీర ఆరోగ్యానికి తోడ్పాడి ఔషధాల వాడకాన్ని తగ్గించి దేహాదారుఢ్యాన్ని, ముఖ వచస్సును ఇనుమడింపజేస్తుంది. బౌద్ధ, జైన, సిక్కు మతం మొదలైన ధార్మిక మతాలలోనూ, ఇతర ఆధ్యాత్మిక సాధనలోనూ యోగా ప్రాధాన్యత కనిపిస్తుంది. హిందూ ఆధ్యాత్మిక సంప్రదాయంలో యోగా కూడా ఒక భాగమైంది. ఇతర వ్యాయమాల కంటే భిన్నమైనది యోగాభ్యాసం. ఇతర వ్యాయమాలు శరీర దారుఢ్యాన్ని మాత్రమే మెరుగుపరుస్తాయి. యోగాభ్యాసం, ధ్యానం, ప్రాణయమం వంటి యోగసనాల వల్ల మానసిక ఏకాగ్రత, ప్రశాంతత ఆరోగ్యానికి కూడా దోహదపడుతుంది. ఒత్తిడిని, హృద్రోగము, రక్తపోటు లాంటి వ్యాధుల తీవ్రతను కూడా తగ్గించడానికి దోహదపడుతుందని పలువురి విశ్వాసం. సనాతన సంప్రదాయమైన యోగా అధునీక కాలంలో కూడా అనేక మంది అభిమానాన్ని చూరగొంది.



### జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం...

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకుంటారు. 2014 సెప్టెంబర్ 27న భారత ప్రధాని నరేంద్ర మోడీ ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకొనుట గురించి ప్రతిపాదన చేశారు. ఈ తీర్మానానికి 193 ఐక్యరాజ్య సమితి ప్రతినిధులలో 175 మంది మద్దతునిచ్చారు. ఈ ప్రతిపాదనపై విస్తృత చర్చ తర్వాత డిసెంబర్ 2014న ఆమోదించబడింది. మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 2015 జూన్ 21న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకున్నారు. జూన్ 21న జరుపుకోవడానికి గల కారణం ఉత్తరార్థ గోళంలో అత్యధిక పగటి సమయం ఉన్న రోజు. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో ఆ రోజుకు ప్రత్యేకత కూడా ఉంటుంది. ఎక్కువ పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపు పొందటంతో అదే రోజున అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవాలని ఐక్యరాజ్య సమితికి ప్రధాని మోడీ సూచించారు. అప్పటి నుంచి ప్రతి ఏడాది జూన్ 21న ప్రపంచ వ్యాప్తంగా యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

# నేటి నుంచి ఎస్‌డబ్ల్యూఎఫ్ మహాసభలు

**ప్రజాపక్షం/ఖమ్మం :** ఆర్టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాల్గవ రాష్ట్ర మహాసభలు శనివారం నుంచి ఖమ్మంలో జరగనున్నాయని ఎస్‌డబ్ల్యూఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కళ్యాణం వెంకటేశ్వర్లు, సుధాకర్ నేడొక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర నలుమూలల నుంచి 250 మంది ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొనున్నారని వారు తెలిపారు. ఐఎంఏ హాల్‌లో జరిగే ఈ మహాసభల్లో ఆర్టిసి పరిరక్షణ, కార్మికుల పాత్ర, యాజమాన్య విధానాలు, భవిష్యత్తు కార్యాచరణ తదితర విషయాలపై చర్చించడం జరుగుతుందని వారు తెలిపారు.

# ఖమ్మంలో మరో ఐపి

**ప్రజాపక్షం/ఖమ్మం లీగల్ :** ఖమ్మంలో ఐపిల పరం పర కొనసాగుతుంది. ఖమ్మం పట్టణం సంభాని నగర్‌కు చెందిన షేక్ అన్వర్ జాని శుక్రవారం రూ. 63 లక్షలకు దివాళా పిటిషన్ దాఖలు చేశారు. అన్వర్ జాని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవారు. వ్యాపారాభివృద్ధికి ఫైనాన్స్ సంస్థలు, ప్రైవేటు వ్యక్తుల నుంచి అధిక మొత్తంలో అప్పులు చేసి వ్యాపారం నిర్వహించగా నష్టాలు వచ్చినట్లు దివాళా పిటిషన్‌లో పేర్కొన్నాడు. 10 మందిని ప్రతివాదులుగా చేరుస్తూ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. దివాళాదారునిగా ప్రకటించాలని కోరాడు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేత



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మండల పరిధిలోని రేగళ్ళపాడు ప్రైమరీ స్కూల్ లో వాటర్ ప్యూరిఫై, రేజర్ల గ్రామంలోని హైస్కూ ల్‌కు సౌండ్ సిస్టంను పట్టణంలోని ఎస్.బి.ఐ (ఎస్‌బిఐఎస్‌యూహెచ్‌సి) తారకనాథ్ జ్ఞాపకార్థం, యూనియన్ డే సందర్భంగా శుక్రవారం అందజేశారు. అదే విధంగా రేగళ్ళపాడు ప్రైమరీ స్కూల్, రేజర్ల హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న పేద విద్యార్థులకు గైడ్స్, పుస్తకాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ రామలింగేశ్వరరావు, ఎడిబి మేనేజర్ వేణు, శివ, ప్రసాద్, ఎస్.బి.ఐ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పురపాలకంలో డ్రైడే



**ప్రజాపక్షం/ఇల్లెందు:** దోమల లార్వాను నిరోధించుటకు గాను నిర్వహించిన డ్రైడేలో పురపాలక సంఘం అవగాహన కల్పించారు. ఈమేరకు స్థానిక మైనార్టీ జూనియర్ కళాశాలలో శౌచాలయంలో వెలువడే తడి వ్యర్థాల నుంచి ఎరువు తయారు, కంపోస్టు పిట్ తవ్వకాలు జరిగినట్లు శానిటరీ ఇన్స్పెక్టర్ లాల్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాతావరణ ఇంజినీర్ అతహార్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐని బలీయమైన శక్తిగా నిర్మిద్దాం



- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్
- అట్టహాసంగా డివిజన్‌శాఖ మహాసభ
- ప్రజాపక్షం 30సంవత్సర చందాలు అందజేత




**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్‌:** ఏదులాపురం మున్సిపాలిటీలో సిపిఐ పార్టీని బలీయమైన శక్తిగా నిర్మాణం చేసుకుందామని ఆ పార్టీ జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్ అన్నారు. శుక్రవారం ఖమ్మంరూరల్ మండలం ఏదులాపురంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో డివిజన్ మహాసభను మిడకంటి పెద్ద వెంకట్‌రెడ్డి, దొంతగాని వెంకన్న, మేళ్ల చెర్వు రవి అధ్యక్షతన నిర్వహించారు. తొలుత ప్రాంగాణంలో ఏర్పాటు చేసిన అరుణపతాకాన్ని దండి సురేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీని బలహీనపరచాలని ప్రత్యర్థులు పెట్టిన నిర్బంధాలను అధిగమించి వృక్షంగా నిలదొక్కుకున్నట్లు పేర్కొన్నారు. ఇందులో అమరుల త్యాగం పోరాటం ఎంతో కీలకంగా పనిచేశాయన్నారు. కార్పొరేట్ విధనాలను అవలంభిస్తున్న ప్రభుత్వాల పాలనతో విసిగి వేసారిన ప్రజలు కమ్యూనిస్టుల ఆవశ్యకత కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రాజకీయ విశ్లేషకులు సైతం దీనిని నొక్కిచెబుతున్నారన్నారు. రాబోవు రోజులు కమ్యూనిస్టులవేనని యువత క్రియాశీలకంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం 31,32 డివిజన్ల పార్టీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 31వ డివిజన్ కార్యదర్శిగా దొంతగాని వెంకన్న, సహాయకార్యదర్శులుగా మేళ్లచెర్వు రవి, గణపరపు ఉపేందర్, 32వ డివిజన్ కార్యదర్శిగా మామిడి సుదర్శన్‌రెడ్డి, సహాయకార్యదర్శులుగా బద్దల మలయ్య, పొన్నం ఉమేష్‌ను ఎన్నుకున్నారు. ఈ డివిజన్లకు మిడకంటి పెద్ద వెంకట్‌రెడ్డి, చెరుకుపల్లి భాస్కర్, ఓరుగంటి శేషగిరి, వెన్నం భాస్కర్‌ను ఇంచార్జులుగా నియమించారు. అలాగే డివిజన్ శాఖ తరుపునుంచి ప్రజాపక్షం దినపత్రికకు 30 సంవత్సర చందాలను చేర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకట్‌రెడ్డి, జిల్లా సమితి సభ్యులు యడ్లపల్లి శంకరయ్య, చెరుకుపల్లి భాస్కర్,ఐఏఎల్ జాతీయసమితి సభ్యులు ఓరుగంటి శేషగిరి, మాజీ ఎంపీపీ మేళ్లచెర్వు లలిత, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు ఘనపరపు ఉపేందర్, పాలేరునియోజకవర్గ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి

-పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
-డిఎంఅండ్‌హెచ్‌వో కళావతి బాయి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఆరోగ్యమే మహా భాగ్యమని ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి బి. కళావతి బాయి తెలిపారు. శుక్రవారం ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సైదులు పర్యవేక్షణలో కార్పోరేషన్ ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ కళావతి బాయి, మేయర్ పునుకొల్లు నీరజ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎంఅండ్‌హెచ్‌వో మాట్లాడుతూ కార్పోరేషన్‌లో పనిచేసే ఆఫీస్ సిబ్బందితో పాటు క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ సిబ్బంది నిత్యం ప్రజల మధ్య ఉంటూ విధులు నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. వారి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విధుల్లో భాగంగా ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే అనారోగ్యాలకు గురవుతామన్నారు. మేయర్, కమిషనర్ వినతి మేరకు కార్పోరేషన్ కార్యాలయంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వైద్యులు, ఫార్మసి ఆఫీసర్లు, ల్యాబ్ టెక్నిషియన్లు, పారా మెడికల్ సిబ్బంది శిబిరంలో పాల్గొన్నారన్నారు. కొంత మందికి కొత్తగా హైపర్ టెన్షన్, డయాబెటిస్, థైరాయిడ్ పాజిటివ్ నమోదైందన్నారు. వారు ఒకటి రెండుసార్లు సమీపంలోని ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పరీక్షలు చేయించుకుని వైద్యుల సలహా మేరకు మందులు వాడాలన్నారు. మంచి ఆరోగ్యం, అలవాట్లతో పాటు పాజిటివ్ థింకింగ్ వల్ల ఆరోగ్యంగా ఉంటామన్నారు. చేతుల పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఎన్నో వ్యాధులకు దూరంగా ఉండవచ్చునన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. వారంలో రెండు రోజులు మంగళ, శుక్రవారాలు నిర్వహించే డ్రైడే కార్యక్రమంలో పాల్గొని స్వచ్ఛాభారత్ అభియాన్‌లో భాగస్వాములు కావాలని తెలిపారు. వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ షఫీవుల్లా, టిఎంఎల్ జి. సుజాత, డిఎంఎల్ సుజాత, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చందునాయక్, ఎన్‌హెచ్‌ఎం (డిపిఎం) దుర్గ, స్టాటస్టికల్ ఆఫీసర్ నవీన్‌కుమార్, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ చందన, పారా మెడికల్ సిబ్బంది శ్రీకాంత్, వైద్యులు నివేద, లోహిత, రాధ, కృష్ణచైతన్య, అమీనా, ఆశ, రాజేష్, విష్ణుసింగ్, ప్రియాంక, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ ఇంద్ర ధనస్సును విజయవంతం చేయాలి




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** జిల్లాలో మిషన్ ఇంద్ర ధనస్సును విజయవంతం చేయాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ చందునాయక్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ చందునాయక్ అధ్యక్షతన మిషన్ ఇంద్రధనుస్సు, యోగాడే, స్టాప్ డయేరియా కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమ్యూనైజేషన్ అధికారి చందునాయక్ మాట్లాడుతూ ఈనెల 23 నుంచి 30 వరకు జరగనున్న మిషన్ ఇంద్రధనస్సు ప్రత్యేక కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలన్నారు. మిషన్ ఇంద్రధనస్సు 5.0 లో భాగంగా గర్భిణీ స్త్రీలు, పుట్టిన బిడ్డ నుంచి ఐదేండ్ల లోపు వయస్సు గల పిల్లలకు 100 శాతం టీకాలు అందించేలా కార్యాచరణ రూపొందించి పూర్తి చేయాలన్నారు. వలస కుటుంబాల పిల్లలను ప్రత్యేకంగా గుర్తించి టీకాలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంపై అవగాహన కోసం గోడపత్రికలు, గ్రామసభలు వంటి నిర్వహించాలన్నారు. యాక్షన్ ప్లాన్‌తో పాటు ఫీల్డ్ సిబ్బందికి శిక్షణ అందించాలన్నారు. వేసవి, వర్షాకాలంలో వ్యాపించే వ్యాధుల వంటి డయేరియా, డిహైడ్రేషన్ వంటి వాటి నివారణ కోసం ప్రజలకు వాటి పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఓఆర్ఎస్, జింక్ ట్యాబ్‌లెట్లు, ప్రాథమిక చికిత్స విధానాలపై ప్రజలకు సమాచారం అందించాలన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో, పాఠశాలల్లో ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలన్నారు. దోమకాటు ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, పైలేరియా, మెదడువాపు జబ్బులు రాకుండా ఉండేందుకు అవగాహన కల్పించాలన్నారు. యోగాడే సందర్భంగా జూన్ 21న ప్రధాన మంత్రి మోడీ సందేశం ఉదయం ఆరు గంటల నుంచి ఏడు గంటల వరకు ప్రసారం అవుతుందని తదుపరి ఆరోగ్య కేంద్రాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి డాక్టర్ రామారావు, అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి బిందుశ్రీ, డివిఎల్‌ఎం రమణ, హెల్త్ సూపర్‌వైజర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఎల్‌డి కంప్యూటర్లు తదితరులు హాజరయ్యారు.

# 23న పెన్షనర్ల నిరసన



**ప్రజాపక్షం/సత్తుపల్లిః** పెన్షనర్లను విభ జించి పాలించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఈనెల 23న ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరగనున్న నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం పిలుపునిచ్చింది. ఆ సంఘం శుక్రవారం సత్తుపల్లిలోని కార్యాలయంలో కేశవరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించింది. కొత్త పెన్షన్ విధానాన్ని బిల్లు రూపంలో పార్లమెంటులో 2025లో ప్రవేశపెట్టిందని, అది చట్టంగా మారి పెన్షనర్ల ప్రయోజనాలకు నష్టం కలిగిస్తున్నదని సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. పెన్షనర్లను కొత్త, పాతలుగా విభజించి నిర్ణయాలను తీసుకునే అధికారాన్ని కేంద్రం హస్తగతం చేసుకుంటున్నదని, దీన్ని నిరసిస్తూ ఈ నెల 23న దేశవ్యాప్త నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంఘ నాయకులు తెలిపారు. కేంద్ర విధానాలను అడ్డుకోక పోతే భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇదే విధానాలను అనుసరించే ప్రమాదం ఉన్నదని సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. సత్తుపల్లిలో నిర్వహించే కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని తమ నిరసన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేయాలని సమావేశంలో పాల్గొన్న నాయకులు కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సత్తుపల్లి యూనిట్ నాయకులు కేశవరెడ్డి, రామిశెట్టి సుబ్బారావు, కమలకుమారి, అద్దంకి వెంకటరత్నం, సాంబశివరెడ్డి, ఏయస్.ప్రకాశరావు, బోడేపూడి బాబు, బూరుగు దాసు, మధుసూదన రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాల పంపిణీ



**ప్రజాపక్షం/సత్తుపల్లిః** పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలం కల్లూరుగూడెం గ్రామానికి చెందిన 25 మంది లబ్ధిదారులకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్ శుక్రవారం పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర దయానంద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళకు పట్టాలు పంపిణీ చేస్తుందని, గూడు లేని పేదలకు గూడు కల్పించటమే కాకుండా ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, కమల్ పాషా, మట్టా చెన్నారావు, పింగుల సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక చట్టాలను అమలు చెయ్యొద్దు



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్‌ః** ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం దొడ్డిదారిన తీసుకొస్తున్న రైతు వ్యతిరేక చట్టాలను తెలంగాణలో అమలుచేయవద్దని, అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఖమ్మంరూరల్ మండలంలోని ఎంవీ,పాలెంలో గల గంగవరపు శ్రీనివాసరావు , రాయల సుభాష్‌చంద్రబోస్ ట్రస్ట్ భవన్‌లో ఆ సంఘం పాలేరుడివిజన్‌కమిటీ సమావేశాన్ని బానోత్ శంకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు...దేశానికి అన్నం పెట్టే రైతన్నకు సున్నం పెట్టేలాంటి చట్టాలను రద్దు చేసి రైతాంగాన్ని కాపాడాలన్నారు. గతంలో తెచ్చిన నల్ల చట్టాలపై రైతులు చేసిన పోరాటాలతో రద్దు చేసుకున్న కేంద్ర ప్రభుత్వం మరల ఈ దాష్టీకానికి ఒడిగట్టడం సరికాదన్నారు. కార్పొరేట్లకు అనుకూలంగా రైతులకు వ్యతిరేకంగా పనిచేస్తున్న బీజేపీ ప్రభుత్వానికి రైతులు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు మలీదు నాగేశ్వరరావు, కోలేటి నాగేశ్వరరావు, డివిజన్‌కార్యదర్శి కుర్ర వెంకన్న, సభ్యులు తోకల వెంకన్న, చిన్న వెంకన్న, దొండేటి సత్యం, కూసుమోహన్‌రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

# పెనుబల్లిలో డ్రైడే ఫ్రైడే




**ప్రజాపక్షం/పెనుబల్లిః** మండల పరిధిలోని పిహెచ్‌సి లంకాసాగర్ పరిధిలోని అన్ని గ్రామాలలో శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం విస్తృతంగా నిర్వహించారు. వ్యాధులపట్ల అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ఈ ఫ్రైడే డ్రైడే కార్యక్రమం పెనుబల్లి గ్రామ పంచాయితీలోని బిసి కాలనీ లో డాక్టర్ సిహెచ్. కిరణ్ కుమార్ ఫ్రైడే డ్రై డే గురించి సీజనల్ వ్యాధులు ద్వారా దోమల ద్వారా వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల లార్వాను పరీక్షించడం, డీ వాటర్ చేయడం, స్థానికులకు అవగాహన కల్పించడం, జ్వరాలు, ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం పీహెచ్‌సి సిబ్బంది హెచ్‌ఈఓ శ్రీనివాస్, ఆరోగ్య పర్యవేక్షకులు బి. నాగేశ్వరావు. ఎంఎల్‌హెచ్‌పి అలేఖ్య, గ్రామపంచాయతీ సిబ్బంది సెక్రటరీ ముస్తఫా, ఏఎన్‌ఎంలు బేగం, కృష్ణ కుమారి, రాణి ఆశలు తదితరులు పాల్గొన్నారు.

# సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలి




**-ఎప్పటికప్పుడు ఫైల్స్ క్లియర్ చేయాలి**
**-విధులకు సకాలంలో హాజరు కావాలి**
**-ఏఐ టూల్స్ వంటి అధునీక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి**
**-సమీక్షలో జిల్లా కలెక్టర్ అనుదీప్**

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** అధికారులు, సిబ్బంది సమర్ధవంగా విధులు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు ఫైల్స్ క్లియర్ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ అనుదీన్ దురిశెట్టి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టరేట్ రెవెన్యూ సిబ్బంది పనితీరుపై వివిధ సెక్షన్ల అధికారులు, సిబ్బందితో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్‌లో పనిచేసే సిబ్బంది మొత్తం ఒక బృందంగా పనిచేస్తేనే మంచి ఫలితాలు వస్తాయని ప్రజలకు, అధికారులకు మధ్య వారధిగా సిబ్బంది పనిచేయాలన్నారు. సోమవారం వచ్చే ప్రజావాణి దరఖాస్తులు, ముఖ్యమంత్రి కార్యాలయం, మంత్రుల వద్ద నుంచి ప్రజావాణి దరఖాస్తులు నెలల తరబడి పెండింగ్ పెట్టడానికి వీలు లేదన్నారు. మన పరిధిలో సమస్య పరిష్కారం అయితే వెంటనే చేయాలని లేని పక్షంలో సంబంధిత కారణాలు తెలుపుతూ ఫైల్ క్లోజ్ చేయాలని ఆయన తెలిపారు. లబ్దిదారునికి ఎందుకు ఆ పని చేయలేకపోతున్నామో కారణాలతో కూడిన లేఖ రాయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి శాఖ తమ పరిధిలో పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్‌పై రెగ్యులర్‌గా సమీక్షలు నిర్వహించాలన్నారు. సమస్యలను పరిష్కరించే ధోరణితో అధికారులు, సిబ్బంది పని చేయాలన్నారు. కలెక్టరేట్‌లో ఆఫీస్ సబార్డినేట్ నుంచి సూపరింటెండెంట్ వరకు అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని సకాలంలో కార్యాలయానికి హాజరు కావాలని, అనుమతి తీసుకుని మాత్రమే సెలవుపై వెళ్లాలన్నారు. కలెక్టరేట్‌లో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా చేపట్టాలన్నారు. త్రాగునీటి సరఫరాకు ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. ఖమ్మంజిల్లాలో ప్రోటోకాల్ పకడ్బందీగా అమలు చేయాలని ముఖ్యమంత్రి, మంత్రుల మీటింగ్, పబ్లిక్ ప్రోగ్రాం, జిల్లా స్థాయి సమీక్షలకు పాటించాల్సిన ప్రోటోకాల్, ఫుడ్, ఆహ్వానం, సౌండ్, మినిట్స్ తయారు చేయడంపై స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసిజర్ తయారు చేసి ప్రతి అధికారికి వారి వారి బాధ్యతలు అప్పగించాలన్నారు.జిల్లా పరిపాలనలో అర్టిఫిషీయల్ ఇంటిలిజెన్స్‌ను ఉపయోగించి సులువుగా పనులు ఏవిధంగా పూర్తి చేయగలుగుతామో వివరిస్తూ అధికారులకు త్వరలోనే వర్క్‌షాప్ ఏర్పాటు చేస్తామన్నారు. భవిష్యత్తులో ఏఐ టూల్స్ చాలా కీలక పాత్ర పోషిస్తాయని అధునీక సాంకేతికతను అధికారులు అందిపుచ్చుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టరేట్ విభాగాలకు చెందిన సెక్షన్ ఇంచార్జీలను పరిచయం చేసుకుని వారు నిర్వహిస్తున్న విధులపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో ఎ. పద్మశ్రీ, కలెక్టరేట్‌లోని వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యాలయానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/చింతకాని :** రాఘవాపురం గ్రామపంచాయతీ కార్యాలయానికి శుక్రవారం ఉదయం మాజీసర్పంచ్ కొండపర్తి గోవిందరావు శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నూతన పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి రూ.20లక్షలు మంజూరీ చేయడం పట్ల గ్రామస్థులు హర్షం వక్తం చేసి మల్లు భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అనంతరాజు, సీపీఐ సీనియర్ నాయకులు కొల్లి గోవిందరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ నాయకులు కూరపాటి కిషోర్, కొప్పుల గోవిందరావు,మడుపల్లి భాస్కర్, గోపీ, కిలారు మనోహర్‌బాబు, పెంట్లాయ అప్పారావు, ఓర్సు వీరభద్రం, స్థానిక నాయకులు కొండపర్తి బాలాజీ, పీఆర్ ఎఈ రఘు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్యం, మానసిక ఉల్లాసం



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** యోగా చేయడం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యంగా ఉండవచ్చునని తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల ఖమ్మం 2 ప్రిన్సిపాల్ పి. సీతామహాలక్ష్మి తెలిపారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల ఖమ్మం 2 నందు యోగాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్పన యోగా సెంటర్‌తో పాటు ఆయూష్ యోగా టీం ట్రైనర్ కె. సీతారాములు ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగాసనాలపై అవగాహణ కల్పించారు. వివిధ యోగాసనాల వల్ల కలుగు ప్రయోజనాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగాసనాలు చేయడం ద్వారా నిత్యం ఆరోగ్యంగా, సంతోషంగా ఉండవచ్చునని తెలిపారు. దైనందిన జీవితంలో యోగాను దినచర్యగా మల్చుకోవాలన్నారు.

# రాజకీయాల్లో యువత పాత్ర కీలకం



**-రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివచరణ్‌రెడ్డి**

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రాజకీయాల్లో యువత పాత్ర ఎంతో కీలకమని రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జెక్కిడి శివచరణ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెజండ్ల సాయికుమార్ అధ్యక్షతన ఎక్స్‌టెండెడ్ ఎగ్జిక్యూటీవ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శివచరణ్‌రెడ్డి మాట్లాడుతూ మన పని మనం చేసుకుపోవాలని పార్టీ తన పని తాను చేసుకుపోతుందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం వైపు తీసుకెళ్తుందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తుందన్నారు. ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్‌పై బురద చల్లే ప్రయత్నం చేస్తుందని దానిని గ్రామస్థాయిలో తిప్పికొట్టాల్సిన బాధ్యత యువజన కాంగ్రెస్ నేతలపై ఉందన్నారు. ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాని సూచించారు. జిల్లా అధ్యక్షులు వెజండ్ల సాయికుమార్ మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ క్రియాశీలక పాత్ర పోషించి కాంగ్రెస్ అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలిచేలా కృషి చేయాలన్నారు. సీనియర్ల సలహాలు, సూచనలతో నూతన కార్యవర్గం ముందుకుపోతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ పటిష్టంగా ఉన్న దగ్గర అత్యధిక సీట్లు వచ్చేవిధంగా రాష్ట్ర నాయకత్వంతో మాట్లాడి కృషి చేస్తామన్నారు. జిల్లా ఇంచార్జి దీపక్ ప్రజ్ఞ మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావడానికి యువజన కాంగ్రెస్ ఒక ప్లాట్‌పాం వంటిదన్నారు. కష్టపడి పనిచేసే వారికి పదవులు వాటంత అవే వస్తాయన్నారు. సోషల్ మీడియా ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండేలా చేస్తామని ప్రతి పనిని దాని ద్వారా నాయకులకు తెలిసేవిధంగా సమాచారం అందించాలని సూచించారు. తొలుత సంజీవరెడ్డి భవన్ నుంచి మయూరి సెంటర్‌లోని రాజీవ్ గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శివచరణ్‌రెడ్డిని భారీ గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజనికుమార్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, ఖలీల్ పాషా, బెజ్జం గంగాధర్, బానోత్ కోటేష్, మహేష్, క్రాంతి, బెల్లం కొండ శరత్, రాధాకృష్ణ, ఉత్తేజ్, భూక్యా భద్రం, కార్తీక్, నియోజక వర్గాల అధ్యక్షులు, మండల అధ్యక్షులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్‌కు పెద్దపీట



**ప్రజాపక్షం/వైరాః** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పామాయిల్ పంట ప్రోత్సకాల్లో భాగంగా శుక్రవారం వైరా మండలం గరికపాడు గ్రామంలో 20 ఎకరాల పామాయిల్ పంట వేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ 90% పామాయిల్ మొక్కలు, డ్రిప్ సబ్సిడీ ఇచ్చి ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. కావున రైతులు పామాయిల్ వైపు దృష్టి మరల్చి అధిక లాభాలు పొందాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైరా వ్యవసాయ శాఖ అధికారి మంజుఖాన్, వ్యవసాయ విస్తరణ అధికారి సపావత్ సైదులు, పాలకుర్తి మోహిని, బ్రాహ్మణి, రమ్యకృష్ణ, సుంకవల్లి రామారావు, గొట్టెముక్కల వెంకటపతిరాజు, బొగ్గుల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# ఆడపిల్లలకు అండగా నిలబడదాం




**ప్రజాపక్షం/వైరాః** వుయ్ టుగెదర్ టు సర్వ్ నీడి ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థిని షేక్ సమీనా వైరా న్యూలిటిల్ ఫ్లవర్ స్కూల్‌కు చెందిన తండ్రి హుస్సేన్ వికలాంగుడు కావడం వలన కుటుంబ ఆర్థిక పరిస్థితి దృష్టిలో ఉంచుకొని ఈమెకు ఒక సంవత్సరం స్కూల్ ఫీజు రూ.25వేలను అందించారు. వుయ్ టుగెదర్ టు సర్వ్ నీడి ఫౌండర్లు పి.సరిత, టి.భావన, ఎస్.రామకృష్ణ, జి.నాగరాజు, హసీనా మాట్లాడుతూ ఆడపిల్లలు విద్యారంగంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని, స్టేట్ ర్యాంకులు సాధించాలని మనందరి ఆశ. ఈ ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమం చేపట్టాం. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కూరపాటి వెంకయ్య, కె.ఆనంద్, జవ్వాజి నర్సింహారావు, చిలుకూరి అపర్ణ, ఆనంద్, కె.నరేష్, అమలా, రామ్మోహన్, రాజేశ్వరి, రజిని తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తోడ్పడిన ప్రతిఒక్కరికి ఫౌండర్లు కృతజ్ఞతలు తెలిపారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవ ర్యాలీ




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం నగరంలో ర్యాలీ నిర్వహించారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా ఖమ్మం నగరంలోని యోగా కేంద్రాలు, ఆయూష్ శాఖ, యువజన క్రీడల శాఖలు సంయుక్తంగా నిర్వహించిన యోగా ర్యాలీని శుక్రవారం పెవిలియన్ మైదానం వద్ద ఆయూష్ శాఖ జిల్లా వైద్యాధికారి పద్మావతి జెండా ఊపి ప్రారంభించారు. పెవిలియన్ మైదానం నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి మానవ హారం చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ పద్మావతి, యవజన క్రీడల శాఖాధికారి సునీల్‌రెడ్డి మాట్లాడుతూ మనదేశంలో పురాతన విద్యయైన యోగాను నేడు యుఎన్‌వో ఆమోదంతో 194 దేశాల్లో యోగా నిర్వహిస్తున్నారన్నారు. 11వ అంతర్జాతీయ దినోత్సవాన్ని సర్దార్ పటేల్ మైదానంలో ఈనెల 21న శనివారం జరుగుతుందని తెలిపారు. యోగా డేలో జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజలంతా యోగాలో పాల్గొని ఖమ్మం నగరాన్ని ఆరోగ్య నగరంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం యోగా ధ్యాన సమైక్య కన్వీనర్ వంజాకు లక్ష్మి నారాయణరావు, కో కన్వీనర్ కాసిన ఆనంద్ ప్రసాద్, ఆయూష్ వైద్యాధికారి కనకలక్ష్మి, యోగా సెంటర్ నిర్వాహకులు బాలరాజ, శర్మ, శ్రీనివాసరెడ్డి, కోదండరావు, వరలక్ష్మి, ఆలస్యం సీతయ్య, సంధ్య, సమత, శైలజ, శ్రీనివాసరావు, రాజేంద్రప్రసాద్, వెంకట్, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని బోదులబండ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనంతు నరేంద్ర సూచించారు. మండలం లోని బోదులబండ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చల్లగుండ్ల కృష్ణమూర్తి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు పలకలు, నోట్ బుక్స్, కంపాక్స్ బాక్స్ లు అందించారు." శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దాత చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. అనంతరం స్థానిక హెల్త్ కమ్యూనిటీ సెంటర్ కు సీలింగ్ ఫ్యాన్ ను అందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడారు. ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. పాఠశాలలో అభివృద్ధి లో గ్రామస్తులు బాగస్వామ్యులు కావటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో దాత చల్లగుండ్ల వెంకటరామయ్య, అమ్మ ఆదర్శ కమిటి చైర్మన్ బాగ్యలక్ష్మి, ఉపాధ్యాయురాలు వె.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లాసంగా ఒలంపిక్ డే రన్



## పాల్గొన్న ఎంఎల్ఏ డా.తెల్లం

**ప్రజాపక్షం/భద్రాచలం :** జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం భద్రచాలం ఒలంపిక్ డే రన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంతార్జాతీయ ఒలంపిక్ డే సందర్భంగా ఈనెల 18న మొదలైన రన్ గురువారం దమ్మపేట చేరుకుంది. శుక్రవారం భద్రాచలం చేరుకోవడంతో ఎంఎల్ఏ డా.తెల్లం వెంకట్రావుకు క్రీడాకారులు ఒలంపిక్ జ్యోతిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలంలో అతిత్వరలో 400 మీటర్ల అథ్లెటిక్ ట్రాక్ కోసం ఐదు ఎకరాల్లో పూర్తి చేసి అందుబాటులోనికి తెస్తామన్నారు. అనంతరం ఐటిడిఏ పిఓ రాహుల్ మాట్లాడుతూ గిరిజన క్రీడాకారులు అద్భుతంగా రానిస్తున్నారని, వారిని ప్రోత్సహిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధిస్తారని చెప్పారు. అనంతరం ఏఎస్పి విక్రాంత్ సింగ్ కుమార్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు పోకుండా క్రీడలవైపుకు మల్లాలన్నారు. భద్రాచలాన్ని గంజాయి రహిత పట్టణంగా మార్చాలని యువతను కోరారు. జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డా.జి యుగంధర్‌రెడ్డి మాట్లాడుతూ మంచిక్రీడా సదుపాయాలు కల్పిస్తే దేశ,విదేశీ వేదికలపై రానిస్తారని చెప్పారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ నుండి ఒలంపిక్ డే రన్ సుమారు 200 మంది స్థానిక క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ చైర్మన్ కే మహింధర్ చీఫ్ పాటర్న్, నాగసీతారాములు, వెంకతటేశ్వర్లు, నాగేంద్రబాబు, ప్రసాద్, దాట్ల రాజు, కాంచాల రమేష్, ఉదయ్ కుమార్, రామిరెడ్డి, శ్వేత, దుర్గారావు, ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



## -ఇందిరమ్మ ఇళ్లు పట్టాల పంపిణీ చేసిన ఎంఎల్ఏ పాయం

**ప్రజాపక్షం/బూర్గంపాడు:** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పినపాక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తాళ్లగొమ్మూరు పంచాయితీలో మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇల్లు పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సోంపల్లి గ్రామ పంచాయితీని పైలెట్ గ్రామ పంచాయితీగా ఎన్నుకోవడంతో కేవలం సోంపల్లి పంచాయితీలో సుమారు 108 ఇల్లు మంజూరు కావడం జరిగిందన్నారు. ప్రతి ఇల్లు కూడా నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, సుమారు 45 మంది బేస్మెంట్ లెవెల్ నిర్మాణం చేపట్టడం పూర్తి కావడంతో ప్రభుత్వం నుండి 1లక్షల రూపాయలు వెంటనే లబ్దిదారుల అకౌంట్‌లో పడ్డాయని తెలిపారు. సోంపల్లి గ్రామ పంచాయితీ పైలెట్ ప్రాజెక్ట్‌గా కావడంతో మండల అభివృద్ధి అధికారి జములారెడ్డి, పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర్లను అభినందించారు. నిర్మాణ పనులు కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వేగవంతం చేస్తున్నారని తెలిపారు. అదే విధంగా మిగిలిన 17 గ్రామ పంచాయితీలకు గాను 421 మందికి శుక్రవారం పట్టాలు పంపిణీ చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. మండల వ్యాప్తంగా మొదటి విడతగా సుమారు 529 ఇల్లు బూర్గంపాడు మండలానికి అందడంతో పొందిన ప్రతి లబ్దిదారుడు వెంటనే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు నాలుగు దఫాలుగా లబ్దిదారుడి ఎకౌంట్‌లో నేరుగా వేయటం, ఎలాంటి లంచాలు లేకుండా నిర్మాణం వేగవంతం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి కుటుంబంలో సుమారు ఐదు నుండి 6 సంక్షేమ పథకాలు అందుతున్నాయని గుర్తు చేశారు. నియోజకవర్గంలో 3500 ఇల్లు మొదటి విడతగా వచ్చాయని మరికొన్ని ఇందిరమ్మ ఇల్లు కావాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి చెప్పటంతో సానుకూలంగా స్పందించిన ఆయన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని, పొంగులేటితో నియోజకవర్గానికి మరో 1000 ఇందిరమ్మ ఇల్లు రానున్నట్లు తెలిపారు. అనంతరం లబ్దిదారులకు ఇందిరమ్మ ఇల్లు పట్టాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ శిరీష, మండల అభివృద్ధి అధికారి జములారెడ్డి, హౌసింగ్ ఏఈ సత్యనారాయణ, మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

### -ఎంఎల్ఏకు నిరసన సెగ....



తాళ్లగొమ్మూరు పంచాయితీలో మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇల్లు పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఎంఎల్ఏ తిరుగు ప్రయాణంలో కొందరు గ్రామస్తులు మంచినీళ్లు ఇవ్వండి...అధికారులకు తెలిపిన పట్టించుకోవడం లేదని ఎంఎల్ఏ దృష్టికి తీసుకువచ్చారు. ఈ క్రమంలో పలువురు ఎంఎల్ఏ కారు ముందు నిరసన తెలిపారు. ఇక్కడ వరకు బాగానే ఉన్నప్పటికి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు అత్యుత్సాహం ప్రదర్శించారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ నిరసన సమాచారం అందుకుని సంఘటనా స్థలానికి చేరుకున్న మీడియా ప్రతినిధులపై ఎంఎల్ఏ అనుచరులుగా చెప్పుకునే నాయకులు దౌర్జన్యాంగా, వీడియోలు చిత్రీకరిస్తున్న మీడియా ప్రతినిధుల సెల్ ఫోన్‌లను లాక్కోవడం కాస్తా తీవ్ర చర్చినీయాంశంగా మారింది. ఇలా ఎంఎల్ఏ అనుచరులుగా చెప్పుకునే వారు ఎంఎల్ఏకు తంటాలు తెచ్చే విధంగా ప్రవర్తించడంతో పలువురు స్థానిక కాంగ్రెస్ నాయకులే అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈసందర్భంగా మీడియా ప్రతినిధులు ఎంఎల్ఏ దృష్టికి ఈ విషయానికి తీసుకువచ్చారు. స్పందించిన ఎంఎల్ఏ ఇంకాపై ఇటువంటి సంఘటనలు జరగకుండా చూస్తానని తెలిపారు.

# విద్యార్థులకు యోగాపై అవగాహన



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ప్రస్తుత పరిస్థితుల్లో ఒత్తిడి, ఆందోళనల మధ్య మనిషి మానసిక, శారీరక ప్రశాంతత కోల్పోతున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో యోగా ఒక శక్తివంతమైన ఆయుధంగా పనిచేస్తుందని, గత 25 సంవత్సరాలుగా సత్తుపల్లిలో ఉచిత యోగ శిక్షణ అందజేస్తున్న రాజరత్నాచారి పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం (జూన్ 21) పురస్కరించుకొని శుక్రవారం విశ్వశాంతి విద్యాలయంలో యోగ ఆసనాలు, నమస్కారాలు పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. శరీరం, మనసు, ఆత్మ మూడింటిని సమతుల్యంగా ఉంచే జీవన విధానం యోగ అని ఆయన వివరించారు. బెంగళూరులో యోగా శిక్షణ పూర్తి చేసి హైదరాబాద్‌లో వైద్యురాలిగా పనిచేస్తున్న విశ్వశాంతి పూర్వ విద్యార్థిని డాక్టర్ బత్రా భవాని మాట్లాడుతూ ధ్యాన సాధన సక్రమంగా చేస్తే ఏకాగ్రత పెరుగుతుందన్నారు. చదువులో మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. డిప్రెషన్, ఆందోళన వంటి సమస్యలు తగ్గుతాయని వివరించారు. యోగ అంటే కష్టమైన ఆసనాలు కాదు. దానికి వయసుతో సంబంధం లేదు. మనసు ప్రశాంతంగా ఉంటుందని వివరించారు. అనంతరం రాజరత్నాచారి, భవానీ లను విశ్వశాంతి విద్యార్థులు, ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించారు.

# సిఆర్‌టీల బదిలీలు

**ప్రజాపక్షం/భద్రాచలం :** గిరిజన సంక్షేమ శాఖలో సిఆర్‌టీలుగా ఐదేళ్లకు పై బడి పనిచేస్తున్న వారిని కౌన్సిలింగ్ ద్వారా బదిలీ చేసినట్లు డిడి మణెమ్మ అన్నారు. శుక్రవారం ఐటిడిఏ సమావేశమందిరంలో బదిలీలతో పాటు బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశానికి లాటరీ ద్వారా విద్యార్థినీ విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 64మంది సిఆర్‌టీ టీచర్లను అన్ని సబ్జెక్టుల వారీగా కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీ చేశామన్నారు. ఈ కౌన్సిలింగ్ ప్రక్రియ యూనియన్ సభ్యుల సమక్ష్యంలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా సీనియార్టీ ప్రకారం వారు కోరుతున్న చోటకు బదిలీ చేయడం జరిగిందన్నారు. అనంతరం 03,05,08 తరగతులకు సంబంధించి బెస్ట్ అవైలబల్ పాఠశాలల్లో ప్రవేశానికి జిల్లాలోని గిరిజన బాలబాలికలు 199 మంది దరఖాస్తులు చేసుకోగా లాటరీ పద్ధతి ద్వారా సీట్లు కేటాయించినట్లు చెప్పారు. డ్రాలో సీటు తెచ్చుకున్న చేరకపోతే వెయిటింగ్ లిస్టులో ఉన్న వారికి అవకాశం కల్పించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా ఏటిడిఏఓ జహీరుద్దీ , ఓఏ నారాయణరెడ్డి, ఏసిఎంఓ రాములు, హెడ్‌డబ్ల్యూఓ హనుమంతరావు, డిడి కార్యాలయం సిబ్బంది రాంబాబు, నర్సింహారావు, శ్రీనివాసరావు, ధనుష్, విద్యార్థినీవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల ఆచార వ్యవహారాలు కాపాడేందుకు మ్యూజియం

**ప్రజాపక్షం/భద్రాచలం :** గిరిజనుల ఆచార వ్యవహారాలు కాపాడేందుకు ఏర్పాటు చేసిన గిరిజన మ్యూడియం ఎంతగానో ఆకట్టుకుంటోందని, పొరుగు ప్రాంతం నుండి కూడా విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి మ్యూజియంలోని కళాఖండాలను తలకించి గిరిజన వంటకాలను ఆస్వాదిస్తున్నారని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. శుక్రవారం ప్రక్క జిల్లా నుండి సందర్శకులు కుటుంబ సభ్యులతో కలిసి పిల్లల పుట్టిన రోజు వేడుకలు విహార యాత్రలో భాగంగా మ్యూజియాన్ని సందర్శిస్తున్నట్లు ఇంచార్జ్ వీరస్వామి, మాధవి ద్వారా పిఓ తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ప్యాకేజీ ద్వారా కనీసం చార్జీలతో మ్యూజియం సందర్శనకు అనుమతి ఇచ్చినందుకు జిల్లాలోని చుంచుపల్లి మండలం బాబూక్యాంప్‌లోని జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు 150 మంది పర్ణశాల రామాలయాన్ని దర్శించుకున్న అనంతరం ట్రైబల్ మ్యూజియంలోని కళాఖండాలను తిలకించి పులకించి పోయారని అన్నారు. ప్రతీ రోజు మ్యూజియం ప్రాంగణంలో పుట్టిన రోజు వేడుకలు జరుగుతున్నాయని, అంతా మ్యూజీయంలో సెల్ఫీలు దిగుతూ ఆనందంగా గడుపుతున్నారని చెప్పారు. ప్రాంగణంలో ముందు చిన్న పిల్లల కోసం ఏర్పాటు చేసిన వివిధ రకాలక్రీడలను పిల్లలు సంతోషంగా కేరింతలు కొడుతూ ఆడుకుంటున్నారన్నారు. బోటింగ్ చేస్తున్న పిల్లల ఆనందానికి అవదుల్లేవన్నారు. ఈ కార్యక్రమంలో మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి, మాధవి, మణికుమారి, పాఠశాల హెచ్ఎం నీరజ, ఉపాధ్యాయ బృంధం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవ బూట్ క్యాంపు



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వము కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు కోల్ ఇండియా అనుబంధ బొగ్గు సంస్థల నందు 14 నుండి 20 వరకు కొత్తగూడెం ఏరియాలోని అన్ని మైన్స్ డిపార్ట్మెంట్లలో యోగ బూట్ క్యాంపలను నిర్వహిస్తున్నారు. ఈ యోగ బూట్ క్యాంపలలో భాగంగా యోగ బూట్ క్యాంప్ నిర్వహణ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సిబ్బందితో నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ యోగ క్యాంప్ నిర్వహణ యొక్క ముఖ్య ఉద్దేశం ఉద్యోగుల ఆరోగ్యపరమైన శ్రేయస్సు దృష్ట్యా రూపొందించబడ్డ ఈ శిక్షణా శిబిరాలు శారీరమానసిక ప్రశాంతతకు, ధృఢతమును పెంపొందించడాన్ని తోడ్పడుతుందని, సంస్థ ఉద్యోగుల శ్రేయస్సును పెంపొందిస్తూ, ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని కల్పించడమే సంస్థ యొక్క ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఉద్యోగులందరూ యోగ ప్రాముఖ్యత తెలుసుకొని వారి యొక్క రోజువారి కార్యక్రమాలలో కొంత సమయమును యోగాకు కేటాయించి వారి ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఉద్యోగులకు తెలియజేశారు. యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాక, మానసిక స్థిరత్వాన్ని కలిగించే సాధనం, ఇది ఉద్యోగుల్లో ఒత్తిడిని తగ్గించి, ఏకాగ్రతను పెంపొందించి, పని తీరును మెరుగుపరుస్తుంది అని అన్నారు. మరి ముఖ్యంగా 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం కొత్తగూడెం ఏరియాలోని అన్ని మైన్స్ డిపార్ట్మెంట్లలో నిర్వహించాలని ఈ కార్యక్రమం కి ఉద్యోగులందరూ తప్పక హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అలాగే కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయం నందు యోగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కావున జిఎం కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు, అధికారులు, కాంట్రాక్ట్ కార్మికులు నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమానికి హాజరై అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిఎం ఆఫీస్ పిట్ సెక్రటరీలు ఏఐటియుసి యూనియన్ కే.సౌజన్య, ఐఎన్టియుసి యూనియన్ సిహెచ్.సాగర్, పాటు ఎస్ఓటు జిఎం జివి.కోటిరెడ్డి, పద్మావతి ఖని ఏజెంట్ బి.రవీందర్, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, డిజిఎం పర్సనల్ గామలపాటి వెంకట మోహన్ రావు, డీజిఎం ఐఈడి ఎన్.యోహాను, వివిధ విభాగాల అధిపతులు టి.సత్యనారాయణ, బి.మాధవ్, డివైపిఎం హరీష్ గోవర్ధన్, సీనియర్ పిఓలు మజ్జి మురళి, ఎండి.మతీన్ హుస్సేన్, అధికారులు రాధా నాగభూషణం, వి.మణి, ఉమామహేశ్వరి ఇతర ఉద్యోగులు, అధికారులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# సిపిఐ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి




**-సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**

**ప్రజాపక్షం/చంద్రుగొండ:** సిపిఐ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే షాబీర్ పాషా అన్నారు. శుక్రవారం చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామంలోని ఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు జడ శ్రీను, పలగాని రామకృష్ణ అధ్యక్షతన రెండు మండలాల స్థాయి సిపిఐ పార్టీ మండల మహాసభలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాలకు చెందిన సిపిఐ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఈ ప్రాంత పోడు సాగు దారు రైతులకు అండగా ఉండి కేసులు నిర్బాంధాలను ఎదిరించి ఈ ప్రాంత రైతులకు న్యాయం జరిగేలా చూశామన్నారు. అలాగే జలగం వెంగళరావు ప్రాజెక్టు పూర్తిగా గిరిజన ప్రాంత రైతులకు ఉపయోగకరమైన ప్రాజెక్టు అని అలాంటి ప్రాజెక్ట్ తెగి రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాన్ని సిపిఐ పార్టీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఇలా ఏ సమస్య ఉన్న మొట్టమొదటిగా ప్రజల పక్షాన పోరాడే ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. అనంతరం చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చంద్రుగొండ మండల కార్యదర్శిగా బొర్రా కేశవరావు మూడవ సారి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. సహాయ కార్యదర్శిగా కుర్సం రాములు, గంగుల లక్ష్మీ నారాయణ, మండల కమిటీ సభ్యులుగా 15 మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే అన్నపురెడ్డిపల్లి మండల కార్యదర్శిగా ఉకే నారాయణ, సహాయ కార్యదర్శిగా పలగాని రామకృష్ణ తో పాటు మరో 15 మంది కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి ఎస్డి సలీం, రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్, ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు గార్లపాటి రామనాథం, నేరెళ్ళ రమేష్, చంద్ర నరేంద్రకుమార్, గుండెపిన్ని వెంకటేశ్వర్లు, తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే వెంగళరావు ప్రాజెక్ట్‌కు ఈ దుస్థితి : పొంగులేటి



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే వెంగళరావు ప్రాజెక్ట్ దుస్థితి పట్టిందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ, నిర్మించిన సిసి రోడ్ల శిలాఫలకంను ఎంఎల్ఏ జారె ఆదినారాయణ, ఖమ్మం ఎంపి రామసహాయం రాఘురాంరెడ్డిలతో కలిసి ప్రారంభించారు. సీతాయిగూడెం గ్రామంలో రూ 3.20 కోట్లతో మంజూరైనా బ్రిడ్జి నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. వెంగళరావు ప్రాజెక్ట్ అలుగు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సమాన ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తునే, కొత్త పథకాలను పేదల కోసం ప్రవేశ పెట్టిందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఏ పీవో రాహుల్, ఎంపీడీవో అశోక్, తహసీల్దార్ సంధ్యరాణి, నాయకులు ప్రజాప్రతినిధులు అంకిరెడ్డి క్రిష్ణారెడ్డి, మాలోత్ భోజ్యనాయక్, నల్లమోతు రమణ, గుగులోత్ బాబు, సయ్యద్ షఫీ, ధరావత్ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో బ్యాంకు అభివృద్ధి

**-డిసిసిబి ఛైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు**




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** బ్యాంకు అధికారులు, ఉద్యోగులు, సంఘాల సహకారంతో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అభివృద్ధి పదంలో పయనిస్తుందని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. సహకార సంఘాల బలోపేతానికి కేంద్ర బ్యాంకు సహకారం అందిస్తుందని ఆయన తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ 127వ మహాజన సభ ఛైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన బ్యాంకు ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గత మహాజన సభ తీర్మానాలను ధృవీకరించారు. గతేడాది వార్షిక నివేదికను, 2025 మార్చి 31 వరకు అయిన ఖర్చులను, 2024 25 సంవత్సరంలో వచ్చిన లాభాల్లో కేటాయింపులు చేయుట, ఉమ్మడి ఖమ్మంజిల్లా పరిధిలో అందిస్తున్న సేవలకు అనుగుణంగా బ్యాంకు బైలాను సవరించిన విషయాలను మహాజన సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. మహాజన సభ చరిత్రలో ఎన్నడులేనివిధంగా 2024 25 సంవత్సరంలో వచ్చిన లాభాల్లో సంఘాలు బ్యాంకు నందు పెట్టిన షేర్ క్యాపిటల్‌పై ఆరు శాతం వడ్డీ చెల్లించుటకు సమావేశంలో తీర్మానించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగులు, సంఘాల సహకారంతో కేంద్ర సహకార బ్యాంకు అభివృద్ధి పదంలో పయనిస్తుందన్నారు. గతేడాది వచ్చిన లాభాల నుంచి సంఘాలు పెట్టిన షేర్ క్యాపిటల్‌పై ఆరు శాతం వడ్డీ ఇచ్చుటకు తీర్మానించడం జరిగిందన్నారు. అదేవిధంగా కేంద్ర బ్యాంకులో పనిచేస్తున్న మేనేజర్లు, అసిస్టెంట్ మేనేజర్లు, ఇతర సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ అందిస్తున్న సేవలకు గాను ప్రోత్సహకాలు ఇవ్వాలని తీర్మానించడం జరిగిందన్నారు. దూరాన్ని బట్టి వారి బేసిక్ వేతనంలో కొంత శాతాన్ని ప్రోత్సహకంగా అందించనున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా బ్యాంకుకు ఇదే సహకారాన్ని అందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిఈవో ఎన్. వెంకట ఆదిత్య, డిసివో గంగాధర్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి పుల్లయ్య, మార్క్‌ఫెడ్ అధికారులు, పాలక వర్గ సభ్యులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు, సహకారేతర అనుబంధ సంఘ అధ్యక్షులు, బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మూడోసారి సిపిఐ మండల కార్యదర్శిగా బొర్రా



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** చిన్ననాటి నుండి సిపిఐ భావాల గల బొర్రా కేశవరావు మూడవ సారి మండల కార్యదర్శిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే షాబీర్ పాషా ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికైన్నారు. శుక్రవారం దామరచర్ల గ్రామంలో గల ఎస్సార్ ఫంక్షన్ హాల్‌లో ఉమ్మడి మండలాల మహాసభలను నిర్వహించారు. ఈసందర్భంగా మండల కమిటీని ఎన్నుకున్నారు. దీనిలో భాగంగా మండల కార్యదర్శి బొర్రా కేశవరావు, సహాయ కార్యదర్శిగా కురసం రాములు, గంగులు లక్ష్మీ నారాయణ, సభ్యులుగా 15 మందిని ఏకగ్రీవంగా ఎన్నికైన్నారు. అదే విధంగా అన్నపురెడ్డిపల్లి మండల కార్యదర్శిగా ఓకే నారాయణ, సహాయ కార్యదర్శిగా పలగాని రామకృష్ణతో పాటు 15 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తమ వంతుగా కృషి చేస్తామని, అదే విధంగా పార్టీ కార్యకర్తలు తమకు సహకరించాలని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడేదే సిపిఐ అని అన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి ఎస్‌డి సలీం, రాష్ట్ర సమితి సభ్యులు నారాటి ప్రసాద్, ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు నేరెళ్ల రమేష్, చంద్ర, నరేంద్ర కుమార్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల మధ్య ఘర్షణలను సృష్టిస్తున్న సివిల్ అధికారులు



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** సింగరేణి కొత్తగూడెం కార్పొరేటు ఇల్లందు బంగ్లోస్ వద్ద జరుగుతున్న ఆందోళన,నిరసనలకు సింగరేణి సివిల్ అధికారులే బాధ్యులని, అత్యంత బాధ్యతారాహిత్యంగా తప్పుడు పద్ధతిలో టెండర్లను పిలవడం వల్ల రైటర్ బస్తీ,బంగ్లోస్ కాంట్రాక్ట్ కార్మికులు మధ్య ఘర్షణలను సృష్టించడానికి సివిల్ అధికారులు ప్రయత్నించడం సరికాదని, తక్షణమే తమ వైఖరిని మార్చుకోవాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య ఉపాధ్యక్షులు,కే డబ్ల్యూ కిష్టాఫర్ లు హెచ్చరించారు. శుక్రవారం బంగ్లోస్ వద్ద సివిల్ కాంట్రాక్ట్ కార్మికులు వేరే ప్రాంతాల నుంచి వస్తున్న పోటీ కార్మికులను అడ్డుకొని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటియుసి నాయకులు మాట్లాడుతూ, తమ యూనియన్ ఆధ్వర్యంలో సింగరేణి అధికారులకు రిప్రజెంటేషన్ చేసినప్పటికీ పట్టించుకోకుండా తప్పుడు పద్ధతిలో వాహనాలలో పోటీ కాంట్రాక్ట్ కార్మికులను దొంగతనంగా తీసుకురావడం సరికాదని అన్నారు. ఇప్పటికైనా తప్పుడు పద్ధతిలో పిలిచిన టెండర్లను సరిచేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఇల్లందు బంగ్లోస్ వద్ద జరిగే కాంట్రాక్ట్ కార్మికుల ఆందోళన పోరాటాలకు సివిల్ ఆధికారులే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి రంజిత్, కృష్ణమూర్తి, రాజు, శంకర్, నాగమ్మ, సురేష్,ఆదిలక్ష్మి,సుశీల,విజయ్ సుజాత,మాధవి,కళ్యాణ్, లక్పతి, రాజేష్ పాల్గొన్నారు.

# నిబద్ధత కలిగిన నాయకుడు నూతి సత్యనారాయణ



**-నూతి సన్మాన సభకు**
**భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు**
**-కాంగ్రెస్ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా : నూతి**





**ప్రజాపక్షం/వైరా:** నిబద్ధత కలిగిన కాంగ్రెస్ నాయకుడు నీతి నిజాయితీ మారుపేరు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేసిన నాయకుడు కష్ట కాలంలో పార్టీకి అండగా నిలిచి ముందుకు సాగిన నాయకుడు నూతి సత్యనారాయణ అని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం వైరాలో ఎన్‌వివిఎస్ గార్డెన్‌లో నూతి సత్యనారాయణకు గౌడ సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నూతి సత్యనారాయణ ఇటీవల నియమితులయ్యారు. ఈ సందర్భంగా వైరాలో గౌడ్ సంఘం ఆధ్వర్యంలో భారీ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, హస్తకళ కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్, తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భగా నాయుడు సత్యనారాయణను ప్రతి ఒక్కరూ ఘనంగా శాలువాల కప్పి సన్మానించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ కుటుంబం నుంచి వచ్చిన నూతి సత్యనారాయణ పార్టీకి ఎనలేని కృషి చేశారని ఆయన కష్టాన్ని పనితీరును గర్తించిన కాంగ్రెస్ పార్టీ ఆయనకి తెలంగాణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఇవ్వడం జరిగిందన్నారు. డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ నూతి సత్యనారాయణ పార్టీలో కోసం పనిచేశారని భవిష్యత్తులో పార్టీని మరింత ముందుకు నడిపిస్తారని రానున్న రోజుల్లో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటారని కాంగ్రెస్ పార్టీని ఒక రోల్ మోడల్‌గా నిలబడతారని అన్నారు. హస్తకళ కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ మాట్లాడారు. సత్యనారాయణకు ప్రధాన కార్యదర్శిగా పదవి రావడం పార్టీ మరింత బలపడుతుందని ఆయన తెలిపారు. నూతి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నా మీద నమ్మకంతో భట్టివిక్రమార్క సారధ్యంలో పిసిసి ప్రధాన కార్యదర్శి ఇచ్చినందుకు ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని అన్నారు. తొలుత అయ్యప్ప స్వామి ఆలయం వద్ద నుండి ఎన్‌విఎస్ గార్డెన్ వరకు భారీ ర్యాలీని కాంగ్రెస్ సీన్లు నిర్వహించి నూతి సత్యనారాయణకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, మున్సిపాల్ కారొపరేషన్ డవలప్‌మెంట్ చైర్మన్ నర్సింహారెడ్డి, కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు, దాసరి దానియేలు, మహమ్మద్ జాహిద్, మాజీ మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, దొడ్డా పుల్లయ్య, బోళ్ళ గంగారావు, నంబూరి కనకదుర్గ, వీరంశెట్టి సీతారాములు, బత్తుల గీత, దార్న రాజశేఖర్, వేముల రత్నాకర్, కోసూరు శ్రీను, మరికంటి డేడికుమారి, మొక్కా శేఖర్‌గౌడ్, పుచ్చకాయల వీరభద్రం, మరికంటి శివ తదితరులు పాల్గొన్నారు.

# నేటి కాంగ్రెస్ బహిరంగ సభకు భారీ ఏర్పాట్లు

**-హాజరు కానున్న మంత్రి పొంగులేటి**



**ప్రజాపక్షం/ఇల్లెందు:** స్థానిక సింగరేణి పాఠశాల గ్రౌండ్‌లో నేడు నిర్వహించతలపెట్టిన భారీమహాసభ ఏర్పాట్లను ఎమ్మెల్యే కోరం కనకయ్య శుక్రవారం పరిశీలించారు. ముఖ్య అతిథిగా హాజరవుతున్న మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సభ నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ సభలో పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌పీ చంద్రభాను, సీఐ బత్తుల సత్యనారాయణ, నియోజకవర్గ నాయకులు మడుగుసాంబమూర్తి, బోళ్ల సూర్యం, డి.శివకుమార్, చిల్లా శ్రీనివాస్, చెన్నూరి కృష్ణ, ఎర్రసంగి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.